## ಕರ್ನಾಟಕ ಪ್ರೌಢಶಿಕ್ಷಣ ಪರೀಕ್ಷಾ ಮಂಡಳಿ

ಮಲ್ಲೇಶ್ವರಂ, ಬೆಂಗಳೂರು–560003.

## KARNATAKA SECONDARY EDUCATION EXAMINATION BOARD

Malleshwaram, Bengaluru – 560003.

### 2020-21 ಸಾಲಿನ ಮಾದರಿ ಪ್ರಶ್ನೆ ಪತ್ರಿಕೆ - 1
### 2020-21 MODEL QUESTION PAPER - 1

| | |
|---|---|
| **ವಿಷಯ : ಪ್ರಥಮ ಭಾಷೆ – ತೆಲುಗು** | **ವಿಷಯ ಸಂಕೇತ : 04-L** |
| **Subject : FIRST LANGUAGE TELUGU** | **Subject Code : 04-L** |
| **ಅವಧಿ : 3 ಗಂಟೆ 15 ನಿಮಿಷ** | **ಗರಿಷ್ಠ ಅಂಕಗಳು : 100** |
| **Time : 3 hrs. 15 minutes** | **Max. Marks : 100** |

**ಶಾಲಾ ಅಭ್ಯರ್ಥಿಗಳಿಗೆ**
**Regular Fresh**

---

**విద్యార్థులకు సాధారణ సూచనలు :**

1. ఈ ప్రశ్నపత్రిక 45 లక్ష్యాత్మక మరియు విషయాత్మక ప్రశ్నలు కల్గియున్నవి.

2. ఈ ప్రశ్నపత్రికను రివర్స్ జాకెట్‌తో సీల్ చేయడమైనది. పరీక్ష ప్రారంభ సమయం కాగానే ప్రశ్నపత్రిక కుడివైపున చింపి తెరువవలెను. ప్రశ్నపత్రికలోని పుటలన్నియూ సరిగ్గావున్నాయా అని పరీక్షించండి.

3. లక్ష్యాత్మక మరియు విషయాత్మక విధానపు ప్రశ్నలకు ఎదురుగా ఇవ్వబడిన సూచనలను అనుసరించండి.

4. కుడివైపు మార్జిన్‌లో ఇవ్వబడిన అంకెలు ప్రశ్నలకు కేటాయించబడిన గరిష్ఠ అంకములు/మార్కులను సూచించును.

5. ప్రశ్నపత్రికను జవాబు రాయుటకు కేటాయించిన గరిష్ట సమయాన్ని ప్రశ్నపత్రిక పైభాగంలో సూచించడమైనది. అందులో ప్రశ్నపత్రిక చదపటానికి కేటాయించిన 15 నిమిషాల సమయం కూడా కల్గియున్నది.

**I.** **కింది ప్రశ్నలకు దిగువన నాలుగు జవాబులు ఇవ్వబడినవి వాటిలో సరియైన జవాబును క్రమాక్షరముతో పాటు రాయండి.** **6 × 1 = 6**

1. సభాంతరాళము – ఇది ఈ సంధియగును.

   A. వృద్ధిసంధి B. గుణసంధి

   C. యణాదేశసంధి D. సవర్ణదీర్ఘ సంధి

2. సామ్రాజ్య వైభవం – ఇది ఈ సమాసమగును.

   A. ద్వంద్వసమాసం

   B. ద్విగుసమాసం

   C. తత్పురుష సమాసం

   D. కర్మధారయ సమాసం

3. 'మత్తేభం' వృత్తములో ఈ గణములు వచ్చును.

   A. న, జ, భ, జ, జ, జ, ర B. స, భ, ర, న, మ, య, వ

   C. మ, స, జ, స, త, త, గ D. భ, ర, న, భ, భ, ర, వ

4. వలనన్, కంటెన్, పట్టి – ఇవి ఈ విభక్తికి చెందిన ప్రత్యయాలు.

   A. పంచమీ B. షష్ఠీ

   C. చతుర్థీ D. సప్తమీ

5. రాముడు, భీముడు, లక్ష్మణుడు, భరతుడు – ఇందలి గుంపుకు చెందని పదాన్ని గుర్తించండి :

   A. రాముడు B. భీముడు

   C. లక్ష్మణుడు D. భరతుడు

6. అవనీతనూజ –వ్యుత్పత్త్యర్థాన్ని రాయండి :

   A. గంగపుత్రిక B. వాయుపుత్రిక

   C. భూమిపుత్రిక D. అగ్నిపుత్రిక

**II.** కింది వాటికి పదసంబంధాలను రాయండి. **4 × 1 = 4**

7. క, చ, ట, త, ప లు : పరుషాలు : : జ, ఞ, ణ, న, మ, లు : .................

8. పవిత్రం : అపవిత్రం : : ధర్మం : .................

9. ఆజ్ఞ : ఆన : : ప్రజ్ఞ : ..................

10. కయ్యం = యుద్ధం : : పసిడి = ..................

**III.** కింది ప్రశ్నలకు ఒక వాక్యములో జవాబులు రాయండి. **7 × 1 = 7**

11. రాకేష్‌శర్మ ఏ దేశం తరపున రోదసీ యాత్ర చేశాడు?

12. ఆంగ్లంలో సామెతను ఏమంటారు?

13. భారతీయ జ్ఞానపీఠ సంస్థను ఎవరు స్థాపించారు?

14. తల్లి దాస్యవిముక్తికై అమృతం తెచ్చి యిచ్చినవాడు ఎవరు?

15. గంగలో పడిన భీముడు ఎక్కడికి చేరాడు?

16. ఎలాంటి చావును పొందాలని ఆవు అన్నది?

17. ఘోషయాత్రకు వెళ్ళడానికి పురికొల్పినదెవరు?

**IV.** కింది ప్రశ్నలకు మూడు లేదా నాలుగు వాక్యాలలో జవాబులు రాయండి : **10 × 2 = 20**

18. కల్పన అమెరికాలో ఏయే విశ్వవిద్యాలయాలలో చదివింది?

19. 'సామెత' అనే మాట ఇతర భాషల్లో ఏయే పేర్లతో పిలువబడుతున్నది?

20. కంబార బాల్యం గురించి రాయండి.

21. వృద్ధమాతా పితల పరిస్థితి ఎలాంటిది?

22. ఆశువుగా పద్యాన్ని చెప్పడానికి ఏమేమి ఉండాలని పెద్దన చెప్పాడు?

23. కౌరవ పాండవుల మధ్య కలహం ఎలా ఆరంభమైంది?

24. రైతు క్షేత్రలక్ష్మిని సేవించే తీరు తెల్పండి?

25. రసజ్ఞత లేనివాని చదువు ఎలా నిరర్థకం?

26. వజ్రనాభుని దౌష్ట్యాలను ఇంద్రుడు ఎవరితో మొర పెట్టుకొన్నాడు? ఆయన ఎవరి వల్ల వరాలు పొందాడు?

27. తమ పథకమంతా రహస్యంగా జరగాలని దుర్యోధనుడు ఎందుకు అంటారు?

**V. కింది కవుల కాలము, బిరుదము మరియు రచనలను తెల్పండి. $2 \times 3 = 6$**

28. గోనబుద్ధారెడ్డి

29. డా|| అంతటి నరసింహం

**VI. కింది పద్యపాదమునకు గణవిభజన చేసి, యతిని గుర్తించి ఏ పద్య పాదమో తెలుపుము. $1 \times 3 = 3$**

30. ఇంబడరంగ నియ్యకొనియెన్ రజనీ చరుడేమి భాగ్యమో?

**VII. కింది వాక్యమునందలి అలంకారమును వివరించండి. $1 \times 3 = 3$**

31. రమణి నెమలిలా అందముగా నాట్యము చేయుచున్నది.

**VIII. కింది సామెతలలో ఒక దానిని వివరించండి. $1 \times 3 = 3$**

32. కడవంత గుమ్మడి కాయ కత్తిపీటకు లోకువ

లేదా

చిత్తశుద్ధిలేని శివపూజలేలరా !

**IX. కింది వానికి సందర్భములను వివరించండి : $6 \times 3 = 18$**

33. వనధిలోపల లంక వడిగూలగండి

34. ఏమిటి నాకు నీదు వృథామాధురి

35. ధారుణీశ్వరుండీ తెరగైన బొమ్మను

36. అతని అకాల మరణంతో కంబార పరిస్థితి అయోమయమైంది.

37. అతడా కంఠముగ భుజించినాడు.

38. ప్రభువులు గోరంతలు కొండంతలు చేయుచున్నారు.

**X.** కింది పద్యానికి సారాంశమును రాయండి. **1 × 4 = 4**

39. ఎద్దుల దోలెడు నెడ నీశ్వరుండు
విత్తనమ్ములు చల్లువేళ పద్మజుడు
పంటప్రోవును చేయుపట్ల శ్రీశుండు
మూర్తిత్రయా రూపమును గొంటివీవు!

**XI.** కింది పద్యమును పాదభంగం లేకుండా రాయండి : **1 × 4 = 4**

40. ఆపదలందు ధైర్యగుణ . . . . . . . . . . . . . . . .
. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .
. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .
. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . సజ్జనాళికిన్

లేదా

తనకున్‌గాని . . . . . . . . . . . . . . . . . . . . . . . . .
. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .
. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .
. . . . . . . . . . . . . . . . . . . . యీశాన సోమేశ్వరా!

**XII.** కింది ప్రశ్నలలో ఏవేని రెండు ప్రశ్నలకు ఎనిమిది లేదా పది వాక్యములలో జవాబులు రాయండి : **2 × 4 = 8**

41. ఆవు తన దూడకు చెప్పిన హితవచనాలేమిటి ?

లేదా

వాత్సల్యం పాఠ్యభాగ సారాంశాన్ని రాయండి.

42. కల్పన వివాహ జీవితాన్ని గురించి తెల్పండి?

లేదా

కల్పన రెండవరోదసీ యాత్రను గురించి వివరించండి ?

**XIII.** కింది గద్యాన్ని చదివి దిగువన యిచ్చిన ప్రశ్నలకు సరియైన జవాబులను రాయండి : $1 \times 4 = 4$

43. బ్రౌను ఒక వ్యక్తిగాగాక, పెద్ద సాహిత్య సంస్థగా భావించడం అవసరం. యుగగంధిలో నిలిచిన ఈ వ్యక్తి అనేక తాళపత్ర లిఖిత ప్రతులను సేకరించి, అవి ఎక్కడున్నా సరే ఎంత ధన వ్యయమైనా సరే లెక్క పెట్టకుండా తన ఉద్యోగుల ద్వారా సంపాదించాడు.

కొందరు పండితులను సమీకరించి వారికి జీతభత్యాలిచ్చి, శుద్ధప్రతులు వ్రాయించి కొన్నిటికి అర్థ తాత్పర్యాలు సిద్ధం చేయించారు. ''విశ్వదాభిరామ వినుర వేమ'' పద్యం తెలియని తెలుగు వారు లేరు. అయితే ఈ పద్యాలను మొదట తెలుగు వాళ్ళకు పరిచయం చేసినది విదేశీయుడైనబ్రౌను.

బ్రౌను పేరు స్మరించగానే మనకు ముందు స్ఫురించేది బ్రౌను నిఘంటువు. ఈ కృషి 1832లో ఆరంభించబడి 1853లో పూర్తి అయి ప్రథమ ముద్రణ అయింది. ఈ కృషిలో బ్రౌను ఏనుగులవీరాస్వామి సహాయం పొందాడు. వీరాస్వామి రచించిన కాశీయాత్ర గురించిన పుస్తకం చారిత్రక దృష్ట్యా విలువైనది.

ప్రశ్నలు :

(a) పండితులతో బ్రౌను చేయించిన పనులేమిటి ?

(b) ఏనుగుల వీరాస్వామి గురించి రాయండి ?

**XIV.** కింది వానిలో ఒకదానికి లేఖ రాయండి. $1 \times 5 = 5$

44. మీ వీధిలో చెత్తకుండీలను ఏర్పాటు చేయవల్సిందిగా మున్సిపల్ శాఖ అధికారికి లేఖ.

లేదా

మీ ఇంటిలో జరుపుకొన్న ఏదైనా ఒక పండుగను వివరిస్తూ మిత్రునికి లేఖ.

**XV.** కింది వానిలో ఒక దానికి 15 వాక్యాలకు మించకుండా వ్యాసమును రాయండి : $1 \times 5 = 5$

45. వార్తా పత్రికలు.

లేదా

అధిక జనాభా – సమస్యలు – నివారణోపాయాలు